ప్రజాశక్తి

ఆదివారం 1 డిసెంబర్ 2024 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

కొనుగోల్‌మాల్‌ను అరికట్టండి

- దళారులు, మిల్లర్ల కుమ్మక్కుతో దక్కని మద్దతు ధర
- ధాన్యం కొనుగోళ్లలో రైతులకు అవస్థలు
- జడ్‌పి సమావేశంలో సభ్యుల ఆగ్రహం
- ప్రతి రైతు నుంచి కొంటాం : మంత్రి కొల్లు






సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ధాన్యం కొనుగోలులో రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను అరికట్టాలని, దళారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులకు కనీస మద్దతు ధర దక్కనీయడంలేదని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశంలో రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఎంపీపీలు, జడ్పిటిసిలతో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా వ్యవసాయం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, మత్స్య, వైద్య ఆరోగ్య, విద్య, రహదారులు భవనాలు, పంచాయతీరాజ్ తదితర శాఖల పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ క్రమంలో పలువురు సభ్యులు అనేక సమస్యలను లేవనెత్తి పరిష్కరించాలని కోరారు. పలు మండలాల్లో ధాన్యం కొనుగోలు సక్రమంగా జరగడం లేదని, దళారులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వడం లేదని, అధిక తేమ శాతం పేరుతో ధాన్యం సొమ్ములో కోత విధిస్తున్నారని, దీంతో రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వపరంగా తగిన చర్యలు తీసుకుని రైతులను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా తుపాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారని, పంటను భద్రపరుచుకునేందుకు టార్పాలిన్ పట్టాలు అందించాలని, కోసిన పంటను వెంటనే కొనుగోలు చేసే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇసుక తవ్వకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కంచికచర్ల జడ్పిటిసి సభ్యులు వేల్పుల ప్రశాంతి ఆధ్వర్యంలో వైసిపి సభ్యులు పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద చేసే అభివృద్ధి పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులు సమాచారం ఇవ్వడం లేదని, జిల్లా ఆమోదం లేకుండా, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సంతకాలు లేకుండా అభివృద్ధి పనులు చేయడమంటే వారిని అవమానించడమేనని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సర్వసభ్య (మిగతా 2లో)



కంకిపాడులో రోడ్డు ప్రమాదం

- చేపల వ్యాన్‌ను ఢీకొన్న కారు
- ముగ్గురు దుర్మరణం • ఒకరికి గాయాలు
- కుమారుని మరణాన్ని తట్టుకోలేక తల్లి మృతి
- బందరులో విషాదఛాయలు

ప్రజాశక్తి-కంకిపాడు, కలెక్టరేట్ (కృష్ణా)

కంకిపాడు మండలం పునాదిపాడు జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతిచెందారు. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. కుమారుని మరణాన్ని తట్టుకోలేక తల్లి మృతిచెందింది. మృతులంలా బందరుకు చెందిన వారు కావడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మచిలీపట్నం బలరాంపేటకు చెందిన చీలి ప్రభు(30), చీలి భానుప్రకాష్ (26), చింత రవి (36) మందుల కోసమని విజయవాడ వెళ్లారు. తిరిగి కారులో మచిలీపట్నం వస్తుండగా పునాదిపాడు వద్దకు రాగానే కారు టైరు పేలి (మిగతా 2లో)

పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన 3లో

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి 6లో





సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్‌యాదవ్, సమావేశానికి హాజరైన ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సి, ప్రజాప్రతినిధులు, అధికారులు

సమిష్టిగా సమగ్రాభివృద్ధి సాధిద్దాం

డిఆర్‌సి సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్‌యాదవ్

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా ఎన్‌టిఆర్ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేయాలని, సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. విజయవాడ ఇరిగేషన్ కాంపౌండ్‌లోని రైతు శిక్షణ కేంద్రంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అధ్యక్షతన ఎన్‌టిఆర్ జిల్లా సమీక్షా కమిటీ (డిఆర్‌సి) సమావేశం శనివారం జరిగింది. ఆకస్మిక వరదలు, భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాలకు దాదాపు రూ.304.08 కోట్లు పరిహారం అందించడం జరిగిందని అధికారులు వివరించారు. ఆర్థిక సహకారానికి సంబంధించి అర్జీలను తహశీల్దార్, ఆర్‌డీవో, కలెక్టర్ కార్యాలయాలకు సమర్పించవచ్చని, పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమంలోనూ ఇవ్వొచ్చని, వీటిని పరిశీలించి సత్వరం అర్హత మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రబీ 2024-25కు సంబంధించి రాయితీపై రైతులకు విత్తనాలు అందించేందుకు జిల్లాకు చేసిన కేటాయింపులతో పాటు భూసార పరీక్షలకు సంబంధించి 11,200 శాంపిళ్లు తీసుకొని విశ్లేషించి, రైతులకు సూచనలు చేయడం జరిగిందని అధికారులు వివరించారు. అధునాత సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించేందుకు, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సమావేశంలో ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు వివిధ అంశాలను ప్రస్తావించారు. కొండచరియలు విరిగిపడిన ఘటన బాధితులకు ఆర్థిక సహాయం, వరద ప్రభావంతో దెబ్బతిన్న పాఠశాలల ఆధునికీకరణ, జి.కొండూరు తారకరామ ఎత్తిపోతల పథకం మోటార్లను పునరుద్ధరించి 13 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, తుమ్మలపాలెం ఎత్తిపోతల పథకానికి అంతరాయాలు లేని విద్యుత్ సౌకర్యం, సాగుభూముల్లో ఇసుక మేటలతో ఇబ్బందిపడుతున్న రైతులకు సాయం, ఉమ్మడి కృష్ణాజిల్లాకు సంబంధించిన మహనీయుల విగ్రహాల ఏర్పాటు తదితర అంశాలను ప్రస్తావించారు. సన్న, చిన్నకారు పత్తి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. మార్కెట్ యార్డుల ఆదాయంలో 20 శాతాన్ని లింకు రోడ్ల అభివద్ధికి ఖర్చుచేసే విషయంతో పాటు రైతు బజార్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం, ప్రస్తుతమున్న రైతు బజార్ల ప్రక్షాళన తదితర (మిగతా 2లో)



పమిడిముక్కలలో తడిసిన ధాన్యాన్ని కాపాడుకుంటున్న రైతులు

వాన కష్టాలు

వార్త 5లో

- అకాల వర్షంతో రైతుల్లో ఆందోళన
- ధాన్యం రాసులు కాపాడుకునేందుకు ఉరుకులు... పరుగులు

ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు చర్యలు

● విజయవాడను ఇండస్ట్రీ హబ్‌గా మార్చేందుకు చొరవ ● ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్‌యాదవ్

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు ప్రాధాన్యమిస్తున్నట్లు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఎన్‌టిఆర్ జిల్లా సమీక్షా కమిటీ సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాలలో రికార్డు స్థాయిలో గృహ, పంట, వాహన తదితర విభాగాలకు సంబంధించి నష్టపరిహారాన్ని బాధితులకు అందించడం అభినందనీయమన్నారు. ఎ.కొండూరు మండలంలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించే పథకాలను త్వరితగతిన పూర్తిచేసేలా అధికారులను ఆదేశించామన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలపై చర్చించడంతో పాటు దీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న ఎత్తిపోతల పథకాలను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టపరిహారం సత్వరమే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. పత్తి, ధాన్యం, పెసర ప్రధాన పంటలను కొనుగోలు చేసేలా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తేమ శాతం ఎక్కువ ఉన్నప్పటికి కొనుగోలు కేంద్రానికి వచ్చిన రైతు పంటను విక్రయించకుండా తిరిగి వెళ్లకుండా చూడాలని ఆదేశించామన్నారు. రాజధాని ప్రాంతంలోని విజయవాడ పట్టణం ప్రాముఖ్యత సంతరించుకుందని దీనిని దృష్టిలో పెట్టుకొని మౌలిక సదుపాయాల కల్పన ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రధానంగా ప్రభుత్వం తీసుకువస్తున్న విప్లవాత్మక పాలసీలు, ఇండస్ట్రియల్, టూరిజం డెవలప్మెంట్ పార్క్, ఎంఎస్‌ఎంఈ పాలసీల ద్వారా వేగంగా ఉపాధి అవకాశాలు కల్పించి కార్యాచరణను రూపొందించాలని ఆదేశించామన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో ఈ ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి ఇండస్ట్రియల్ హబ్‌గా రూపొందించేందుకు విస్తత చర్చ సమావేశంలో జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు.

మొదటిపేజీ తరువాయి

కంకిపాడులో రోడ్డుప్రమాదం

డివైడర్ దాటుకుని వెళ్లి చేపల లోడుతో మచిలీపట్నం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న బొలేరో వ్యాన్‌ను ఢీకొంది. కారు నుజ్జునుజ్జు కావడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. చేపల వ్యాన్‌లో ఇరుక్కుపోయిన డ్రైవర్‌ను క్రేన్ సహాయంతో స్థానికులు, పోలీసులు బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం, క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్, ఎస్పీ గంగాధరరావు, డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐ మురళీకృష్ణ, ఎస్ఐ సందీప్ సందర్శించి సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మచిలీపట్నం బలరామునిపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు మృతిచెందడం, కుమారుని మరణాన్ని తట్టుకోలేక తల్లి మృతిచెందడంతో బందరులో విషాదఛాయలు అలుముకున్నాయి. చీలి భాను రైల్వేలో కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య, ఓ కుమార్తె ఉన్నారు. చింత రవి హోండా షోరూమ్‌లో పని చేస్తుండగా భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. చీలి ప్రభు అన్నయ్య పెళ్లి గత నెల 23న జరిగింది. పెళ్లి ఇంట విషాదం నెలకొనడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. చీలి భాను చనిపోయాడన్న వార్త తెలుసుకున్న తల్లి చిలి సుధారాణి గుండెపోటుతో చనిపోవడంతో ఆ ప్రాంతంలో విషదఛాయలు అలుముకున్నాయి.

సమిష్టిగా సమగ్రాభివృద్ధి సాధిద్దాం

అంశాలపై చర్చించారు. గ్రేటర్ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ విధానంతో కలిగే ప్రయోజనాలను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. త్వరలోనే మరోసారి సమావేశమై కార్యక్రమాల పురోగతిపై సమగ్రంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటు అంశాన్ని సిఎం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు క్రమం తప్పకుండా డీఆర్‌సీ సమావేశాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ప్రభుత్వ విప్‌లు తంగిరాల సౌమ్య, యార్లగడ్డ వెంకట్రావు, మైలవరం, జగ్గయ్యపేట, తిరువూరు శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కొలికపూడి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, కలెక్టర్ డా.జి.లక్ష్మీశా, జాయింట్ కలెక్టర్ డా.నిధిమీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్, విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకృష్ణ, కె.మాధురి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొను'గోల్‌మాల్'ను అరికట్టండి

సమావేశానికి ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల ఉన్నతాధికారులు హాజరు కాకపోవడంపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర స్పందిస్తూ ప్రతి రైతు నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేసి వారికి కనీస మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పంటను వెంటనే మిల్లులకు తరలించే విధంగా పగడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇదే క్రమంలో ఇటీవల రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారని, రైతులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యంలో 17 తేమ శాతం ఉండాలని, అయితే అంతకు మించితే 24 తేమ శాతం వరకు ఐదు కిలోల తరుగుతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, 48 గంటల్లోనే ధాన్యం నగదు రైతు ఖాతాలకు జమ చేస్తున్నామని చెప్పారు. ధాన్యం రవాణాకు వాహనాలు, గోనె సంచుల కొరత లేదన్నారు. బందరు ఎంపి వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ తీర ప్రాంతంలోని మండలాల్లో నీటి కొరతను తీర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రానున్న కాలంలో జిల్లాలో జనాభా పెరుగుదలకు అనుగుణంగా తాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఈజిపి), ముద్రా రుణాలు వంటి పథకాలపై యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పరిశ్రమల అధికారులకు సూచించారు. దీనిపై త్వరలో బ్యాంకర్లతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షిస్తామన్నారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ గతేడాది నవంబర్ నాటికి 33 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో 95 వేల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రవాణాకు 600 నుంచి 1523 వరకు వాహనాలను పెంచినట్లు కలెక్టర్ తెలిపారు. జి కొండూరులో పత్తి కొనుగోలు కేంద్రం లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని, కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆదుకోవాలని సభ్యులు మంత్రిని కోరగా ఎన్టీఆర్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ జరపాలి

విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ విద్యుత్ బిల్లులో ఎఫ్‌పిపిసిఎ ఛార్జీల వసూలుకై ఇచ్చిన ఉత్తర్వుల పట్ల విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకొని, బహిరంగ విచారణ జరపాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు వేదిక కన్వీనర్ ఎంవి ఆంజనేయులు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యంతరాలపై రెగ్యులేటరీ కమిషన్‌కు మెయిల్ పంపినట్లు తెలిపారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఛార్జీల వసూళ్లకు దాఖలు చేసిన పిటీషన్లపై కొంతమంది మాత్రమే రాతపూర్వకమైన అభ్యంతరాలను ఇవ్వగలరని, మరి కొంతమంది కేవలం మౌఖికంగా మాత్రమే తమ అభ్యంతరాలను వ్యక్తం చేయగలరని, మౌఖికంగా మాత్రమే తమ అభ్యంతరాలను వ్యక్తం చేసేవారికి అవకాశం ఇవ్వకపోవటం, రాతపూర్వకమైన అభ్యంతరాలు ఇచ్చిన వారు కూడా విద్యుత్ పంపిణీ సంస్థల స్పందనలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేయటానికి అవకాశం ఇవ్వకపోవటం, బహిరంగ విచారణ జరపకపోవటం, విద్యుత్ పంపిణీ సంస్థలు ఇచ్చిన స్పందనే ఫైనల్గా, వారేం చెబితే అదే ఫైనల్ అని కమిషన్ భావించి ఉత్తర్వులు ఇవ్వటం పట్ల విద్యుత్ వినియోగదారుల ఐక్యవేదిక అసంతప్తి వ్యక్తం చేసింది. ఎలాంటి బహిరంగ విచారణ లేకుండా గౌరవ కమీషన్ వారు ఇచ్చిన ఉత్తర్వులు ఏక పక్ష చర్య అని, ప్రజాస్వామ్య విరుద్ధమని తెలిపారు. అందువల్ల కమిషన్ ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని, ఛార్జీల పెంపుపై బహిరంగ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

సిఆర్‌డిఏ కార్యాలయం డిజైన్లపై ప్రజాభిప్రాయం

విజయవాడ: రాజధాని అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఏపీ సీఆర్డీఏ ప్రాజెక్టు కార్యాలయ భవనం ఎలా ఉండాలనే దానిపై అధికారులు వెబ్‌సైట్ ద్వారా పోలింగ్ నిర్వహిస్తున్నారు. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వాములు చేయాలనే దానిలో భాగంగా ఇప్పటికే ప్రతి అంశాన్ని ప్రజలకు నచ్చిన విధంగా వారి ఆమోదంతో చేసుకుంటూ ముందుకెళ్తున్న సీఆర్డీఏ అధికారులు ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణం ఎలా ఉండాలనే దానిపై పది ఆకర్షణీయమైన డిజైన్లను రూపొందించి వెబ్‌సైట్‌లో ఉంచారు. ప్రజలు https://crda.ap.gov.in/APCR-DAV2/Views/AdminBuildingPoll.aspx వెబ్‌సైట్ ద్వారా తమకు నచ్చిన డిజైన్ మీద క్లిక్ చేసి ఓట్ చేస్తే మెజార్టీ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ ఓటింగ్ వారం రోజుల పాటు డిసెంబరు 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం : ఎస్ఐ

ప్రజాశక్తి-కోడూరు : ప్రస్తుతం జరుగుతున్న సైబర్ క్రైమ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోడూరు ఎస్సై చాణిక్య అన్నారు. కోడూరులోని శ్రీ కోట రాఘవయ్య విద్యాసంస్థలో శనివారం విద్యార్థులకు పోలీస్ శాఖ తరపున అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోడూరు ఎస్సై మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్, డ్రగ్స్ వినియోగము, ట్రాఫిక్ రూల్స్, ఉమెన్స్ సేఫ్టీ గుడ్ టచ్ అండ్ బెడ్ టచ్ గురించి వివరించి అవి ఎదురైనప్పుడు వాటి నుండి ఎలా జాగ్రత్తపడాలో వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకోట రాఘవయ్య విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట వెంకటేశ్వరరావు, రవితేజ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ వల్లభనేని వరప్రసాద్, ప్రిన్సిపల్ అనిల్ కుమార్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కరుణ, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కాగితాల జగన్ పాల్గొన్నారు.



ఆలీ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆలీ మృతికి నివాళి

ప్రజాశక్తి-పమిడిముక్కల : మండలంలోని అల్లినాకి పాలెంకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఆలీ(74) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. ఆయన మృతదేహానికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార రాజా నివాళులర్పించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ కోసం ఆలీ ఎంతో కృషి చేశారని, గ్రామ సర్పంచ్‌గా కూడా గతంలో బాధ్యతలు నిర్వహించి గ్రామాభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆలీ మృతదేహానికి నివాళులర్పించిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజులపాటి శ్రీనివాసరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా సురేష్, నాగేంద్ర, సుబ్రహ్మణ్యం, బంద్రపల్లి జాకప్, స్థానిక టిడిపి నాయకులు ఆలీ అబ్బాస్ తదితరులు ఉన్నారు.

సందడిగా వనసమారాధన

ప్రజాశక్తి-చల్లపల్లి : కార్తీకమాసం సందర్భంగా చల్లపల్లి నారాయణరావు నగర్ వద్ద విజయవాడ రోడ్డులో వేంచేసియున్న శ్రీ ప్రసన్న భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానం వద్ద వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి ఎస్ఐ పి.సుబ్రమణ్యం, ఉప సర్పంచ్ ముమ్మనేని నాని అతిథులుగా పాల్గొని సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుత స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అడపా సాయిబాబు, నర్రా చిన్ని, యడ్ల జగదీష్ పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : వినూత్న ఆలోచనలతో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పేలా ప్రోత్సహించి మచిలీపట్నాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం మండలంలోని పోతేపల్లి గ్రామంలోనీ జువెలరీ పార్కులో 1.98 కోట్ల రూపాయల పెట్రోనెట్ ఎల్ ఎన్ జి లిమిటెడ్ న్యూఢిల్లీ వారి సిఎస్ఆర్ నిధుల వ్యయంతో నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ ట్రేడ్ సెంటర్ బిల్డింగ్ అభివద్ధి పనుల శంకుస్థాపన, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిలతో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆగిపోయిన జువెలరీ పార్కు అభివద్ధి పనులు పార్లమెంటు సభ్యులు బాలశౌరి చొరవతో జీవం పోసుకోవడం చాలా సంతోషదా యకమన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జీఎం వెంకటరావు, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ ఈఈ రాయన్న, స్థానిక ప్రముఖులు బండి రామకష్ణ, సోడిశెట్టి బాలాజీ, గోల్డ్ ప్రిన్స్ నరసింహారావు, ప్రసాదరావు, గోపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి, ఎంపి, తదితరులు

మెకానిక్‌ల సమస్యల పరిష్కారానికి కృషి : వెనిగండ్ల

ప్రజాశక్తి - గుడివాడ : రాష్ట్రంలో మెకానిక్ సోదరుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయ ప్రజావేదికలో మెకానిక్ వర్కర్స్ యూనియన్ స్థానిక నాయకులు అన్సారి, జోజిబాబు, సింహాచలం, శ్రీనుల ఆధ్వర్యంలో కతజ్ఞత పూర్వక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మెకానిక్ యూనియన్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నభిగోరి, కష్ణాజిల్లా అధ్యక్షుడు ఎండి. అక్బర్‌బాషా, కార్యదర్శి వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా మెకానిక్‌లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అసెంబ్లీలో ప్రస్తావించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు, యూనియన్ నాయకులు అంకాల సుబ్బారావు, నాగేశ్వరరావు, అన్సారి, దినేష్, పి మధు, డానియల్, శ్రీనివాసరావు, ఫణి, బంటుమల్లి నాయకులు అహ్మద్ బాజీ, పెడన నాయకులు షేక్ జానీ, ముదినేపల్లి నాయకులు నాగరాజు, కలిదిండి నాయకులు ప్రసాద్, గుడ్లవల్లేరు నాయకులు రవి, గన్నవరం నాయకులు వి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మెకానిక్‌ల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే రాము

తడిసిన ధాన్యాన్ని గిట్టుబాటు ధరకే కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలం, లంకపల్లి గ్రామంలో అకాల వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సింహాద్రి రమేష్ బాబు శనివారం పరిశీలించి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ అకాల వర్షాలు ప్రకతి వైపరీత్యాలు రైతులు ప్రతి సంవత్సరం ఇలా జరుగుతుందని, తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అంటూ కూటమి ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని, రైతుల వద్ద నుంచి ధాన్యాన్ని 1420రూపాలయలకు మాత్రమే కొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎమ్ పి పి మేడం నాగరాజు, డి పద్మారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక రైతులు పాల్గొన్నారు.



రైతుల సమస్యలు వింటున్న సింహాద్రి రమేష్‌బాబు



వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

మోటార్ల చోరీ కేసులో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - నందివాడ : నందివాడ మండలంలో విద్యుత్ మోటర్లను దొంగిలించే నలుగురు ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి సుమారు రూ.3.16 లక్షల విలువ చేసే 34 మోటార్లు, ఓ కారు, బైక్ స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ సిఐ ఎస్ఎల్ఆర్ సోమేశ్వరరావు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందివాడ మండలంలోని ఆక్వా చెరువులపై ఉన్న విద్యుత్ మోటార్లు వరుస చోరీలకు గురవుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయన్నారు. గత నెల 20వ తేదీ నుండి మోటార్ల చోరీ మొదలైందన్నారు. ఆక్వా రైతుల ఫిర్యాదు మేరకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నలుగురు సభ్యుల దొంగల ముఠాను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నందివాడ ఎస్ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న యూనియన్ నాయకులు

ఆర్‌టిసి డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఆర్టీసీ డిపోకు చెందిన యజ్ఞ మహేష్‌ను జిల్లా ఆర్టీసీ అధికారి వేధింపులకు గురిచేస్తున్నారని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నం చేశాడు. సేకరించిన వివరాల మేరకు ఇటీవల కరకట్టపై జరిగిన ప్రమాదానికి బాధ్యుడిని చేస్తూ డ్రైవర్ను విధుల నుండి తప్పించారు. దీనితో డ్రైవర్ యజ్ఞ మహేష్‌ను శిక్షణ నిమిత్తం జిల్లా రవాణా అధికారి వద్దకు డిపో అధికారులు పంపారు. శిక్షణ సమయంలో డిపిటి డ్రైవర్ మహేష్‌ను కించపరిచే విధంగా దుర్భాషలాడటంతో మహేష్ మూడు పేజీల సూసైడ్ నోట్ రాస్కొచ్చి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఇచ్చి అక్కడే పడిపోయాడు. దీనితో మహేష్‌ను స్థానిక ఏరియా హాస్పిటల్ కు తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం మచిలీపట్నం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్మికులు డిపో కార్యాలయం ఎదుట సిబ్బందిపై అధికారులు వేధింపుల ఆపాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.

నిందితులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి పెడన : రంగబాబుపై దాడి కేసులో ముద్దాయిలను మచిలీపట్నం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి పెడన పోలీసులు శనివారం తరలించారు. 20 రోజులు క్రితం వల్లపునేని వంశీ అనుచరులైన గుర్రం అంజయ్య, కర్ణాటీ నిరంజన్, ఓటిపల్లి మోహన్ రంగా, మాచినేని బాబు, అనగాని రవి, గోనూరు సీమయ్యా, చిమవరపు యతేంద్ర రామకష్ణ, సూరప్పనేని అనిల్‌లను గన్నవరం కోర్టు రెండు రోజులపాటు కస్టడీ నిమిత్తం పెడన పోలీస్ స్టేషన్కు బదిలీ చేసింది. గడువు ముగియడంతో శనివారం మధ్యాహ్నం నిందితులను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య పరీక్షలు నిమిత్తం తరలించారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక లయన్స్ సేవా భవనంలో గుడ్లవల్లేటి లక్ష్మణ రావు జయంతి సందర్భం గా వారి కుటుంబ సభ్యుల సహకారంతో వంద మంది నిరు పేదలకు అన్నదాన కార్యక్రమం శనివారం నిర్వహిం చారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ క్లబ్ సభ్యులు పెరుమాళ్ళు, వైపీసీ ప్రసాద్, పరంధామయ్య, రామకష్ణ, సుబ్బారావు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహనా ర్యాలీ



గుడ్లవల్లేరు మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : స్థానిక వి.వి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్సెస్ కళాశాల వారి జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా గుడ్లవల్లేరులో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని శనివారం నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ప్రజలకు ఎయిడ్స్ ప్రభావం, నివారణ, చికిత్స విధానాలపై అవగాహన కల్పించడమే కాకుండా ఎయిడ్స్ పట్ల ఉన్న అపోహలను తొలగిం చారు. ఎయిడ్స్ రోగులకు మనోబలాన్ని అందిం చడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుప రచవచ్చని తెలిపారు. తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే ఎయిడ్స్ నివారించవచ్చని తెలిపే కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సంవత్సరం 'నా ఆరోగ్యం నా హక్కు' అనే అంశంపై జరుపుకుంటున్నట్లు అధ్యాపకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రతినిధి వి.ఎల్ వినోద్ కుమార్ అధ్యాపకులు డాక్టర్ ఎస్.కె అమీనాభి డాక్టర్ రవిశ ఎస్.కె. నాగూల్ మీరావాలి ఎస్.కె. రషీద్, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : అవనిగడ్డలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కమిషనరేట్ ఆఫ్ ది కాలేజీ ఎడ్యుకేషన్ వారి సూచనల మేరకు రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఏ వీరకుమా రి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ వంగర శేషగిరిరావు పాల్గొని ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోస్టర్ ప్రజెంటేషన్, రంగోలి, డిబేట్, మానవహారం నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించే నినాదాలతో కళాశాల నుండి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రెడ్ క్రాస్ సొసైటీ బ్రాంచ్ చైర్మన్ గుడివాడ శేషుబాబు సభ్యులు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితురాలికి చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : తీవ్ర స్థాయి గర్భాశయ ముఖద్వార (సర్విక్స్) కేన్సర్‌తో బాధపడుతున్న 83 ఏళ్ల మహిళ అనే రోగికి కానూరులోని అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (ఏఓఐ)లో విజయవంతమైన చికిత్స నిర్వహించినట్లు రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ సాయి స్నేహిత్ తెలిపారు. హాస్పిటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. మహిళ ఆరు నెలలుగా వైట్ డిశ్చార్జ్, నాలుగు నెలలుగా రక్తస్రావం, రెండు నెలలుగా కడుపు నొప్పితో సహ తీవ్రస్థాయి లక్షణాలతో హాస్పిటల్‌కు వచ్చారని తెలిపారు. చికిత్సలో రాడికల్ రేడియోథెరపీ, కంకరెంట్ కీమోథెరపి, బ్రేకిథెరపీతో కూడిన మల్టీ డిసిప్లినరీ విధానం అనుసరించారనీ తెలిపారు. తాము అనుసరించిన చికిత్సా విధానం ద్వారా రోగికి ప్రభావ వంతంగా చికిత్స లభించిందన్నారు. తమ హాస్పిటల్ సాధించిన ఈ విజయం పట్ల సిటిఎస్ఐ దక్షిణాసియా సిఇఒ హరీష్ త్రివేది, ఎఒఐ ఆంధ్రప్రదేశ్ ఆర్ సిఒఒ మహేందర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లు పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ ఇఓ రామారావు, ఎసిపి దుర్గారావు తదితరులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానంలో డిసెంబర్ 21వ తేదీ నుండి 25 వరకు జరగబోవు భవానీ దీక్షా విరమణలు పురస్కరించుకొని పెద్ద సంఖ్యలో విచ్చేయు భవానీ భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు చేయుటలో భాగంగా శనివారం ఆలయ ఇఒ కె.ఎస్.రామారావు, నగర పశ్చిమ ఏసీపీ దుర్గారావు, సీఐ, ఆలయ ఇంజినీరింగ్ అధికారులు, వైదిక సిబ్బందితో కలిసి హోమ గుండాల ఏర్పాటు, అన్నదానం, ప్రసాదం కౌంటర్లు, క్యూలైన్లు తదితర అంశాలు క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒతో పాటు ఈఈ టి.వైకుంఠరావు, డిప్యూటీ ఈఈ లు, ఏఈఈ లు, వైదిక సిబ్బంది, ఇంజినీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుంటే కఠిన చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం కృష్ణలంక జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సర్వీస్ రోడ్లో పర్యటించి ఆ ప్రాంతంలో గల షాపులకు ట్రేడ్ లైసెన్స్ ఉందా లేదా అని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వ్యాపారం చిన్నదైనా, పెద్దదైనా, వ్యాపారం చేసే ప్రతి వ్యక్తికి ట్రేడ్ లైసెన్స్ ఖచ్చితంగా ఉండాలని, ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే వారిపై ఖఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలీసు సిబ్బంది ఉద్యోగ విరమణ



ఉద్యోగ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ : సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించిన కొందరు పోలీసు అధికారులు, సిబ్బందికి శనివారం పోలీసు అధికారులు వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిపి ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో డిసిపిలు తిరుమలేశ్వర రెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, పోలీస్ అధికారులు కలిసి వారిని పోలీసు మర్యాదలతో శాలువాలతో సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.

పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై శిక్షణ

ప్రజాశక్తి - నందిగామ : నందిగామలోని డాన్ బోస్కో బాలికల ఉన్నత పాఠశాలలో షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పలు అంశాలపై స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేసినట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు కురగంటి రాంబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 18 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు వారికి పలు అంశాలపై ఒకరోజు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలు, పురుషులు వివిధ రకాల చేతివృత్తుల వారికి చేయూతనందించేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సంక్షేమ పథకాల గురించి వివరించారు.

అమ్రిత సాయిలో కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం



కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాంను ప్రారంభిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కంచికచర్ల : అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి అకడమిక్ ప్రోగ్రాంతోపాటు స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులో భాగంగా విద్యార్థులకు కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాంను ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ కె. రామ మోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం జరిగిన కార్యక్రమంలో సెక్రటరీ కె.రామమోహన్ రావు మాట్లాడుతూ అకడమిక్ ఎబిలిటీ, ఆంగ్ల సమాచార నైపుణ్యం, బాషా నైపుణ్యం, నూతన ఉద్యోగావకాశాలు, విదేశీ విద్య, ఉద్యోగం, ఇండస్ట్రీ అవసరాలను దష్టిలో ఉంచుకొని అమ్రితసాయి కళాశాల ప్రతిష్టాత్మక కేంబ్రిడ్జి యూనివర్సిటీతో అనుసంధానం చేసుకొన్నట్లు తెలిపారు. కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాం (బి వన్ ప్లస్ లెవెల్), లింగ్వ స్కిల్స్ అనే నూతన కోర్సులను ప్రవేశపెట్టినందుకు గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన కేంబ్రిడ్జి యూనివర్సిటీ అసెస్మెంట్ అండ్ ప్రెస్ మెంబర్ పి.మల్లిఖార్జున నాయుడు విద్యార్థులకు ప్రోగ్రాం యొక్క ప్రాముఖ్యతను, అవలంబించే పద్ధతిని పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ మాట్లాడుతూ కేంబ్రిడ్జి ఇంగ్లీష్ ఎంపవర్ ప్రోగ్రాంను పూర్తి చేసి సర్టిఫికేషన్ పొందినట్లైతే ఐ ఈ ఎల్ టి ఎస్, టోఫెల్, జి ఆర్ ఈ తో సంబంధంలేకుండా కొన్ని దేశాలలో ఉన్నత విద్య కు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోని బాషా నైపుణాన్ని మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి, అన్ని విభాగాల అధిపతులు, కళాశాల కేంబ్రిడ్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హేమ కష్ణ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన కూడలిలో ట్రాఫిక్ ఇబ్బందులు



ప్రజాశక్తి - జి కొండూరు : జి.కొండూరు ప్రధాన కూడలిలో ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఎదుట బస్‌స్టాప్, అనేక వ్యాపార సముదాయాలు ఉండటంతో ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. జి కొండూరు నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లే ఆటోలు, జి. కొండూరు వైపు నుండి మైలవరం వెళ్లే ఆటోలు ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా ఆటోలు నిలపడం ఒక సమస్యగా మారింది. ఇటీవల కాలంలో ప్రధాన కూడలిలో వైన్‌షాప్ ఏర్పాటు చేయడంతో ఈ సమస్య మరి తీవ్రమైంది. మద్యం సేవించడానికి వచ్చిన మందుబాబులు వైన్‌షాప్ పక్కన ఉన్న వంతెనపై తమ వాహనాలు నిలిపి మద్యం సేవించేందుకు షాపు వద్దకు వెళ్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య మరి తీవ్రతమవుతుంది. ఈ వంతెనపై చిరు వ్యాపారాలు కూడా సాగిస్తున్నారు. మందుబాబులు పక్కనే ఉన్న వంతెనపై నిలబడి మూత్రం పోస్తుండటంతో అటుగా వెళ్లే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఈ ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి ఒక కానిస్టేబుల్‌ను డిపార్ట్‌మెంట్ వారు నియమించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. దీంతో అక్కడ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. వంతెనపై ఏ విధమైన వాహనాలు ఆపకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని అలాగే ట్రాఫిక్ నియంత్రించేందుకు కానిస్టేబుల్‌ను అక్కడ నియమించాలని స్థానికులు వాహనదారులు కోరుకుంటున్నారు.

ట్రాఫిక్ మళ్లింపునకు చర్యలు తీసుకుంటాం : జి కొండూరు ఎస్ఐ సతీష్ కుమార్

'సాయంత్రం వేళలో అక్కడ కానిస్టేబుల్‌ను ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేస్తాం. వైన్ షాపుకు వెళ్లే మందుబాబులు వంతెనపై తమ వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ మళ్లింపునకు చర్యలు తీసుకుంటాం'

విద్యార్థులు దేశ ప్రగతికి సూచికలు



కాన్వకేషన్ పట్టాలు ప్రదానం చేస్తున్న ప్రొఫెసర్ శోభన్‌బాబు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : దేశభవిషత్తు తరగతి గదుల నుంచి ప్రారంభమవుతుందని, దేశ ప్రగతికి విద్యార్థులు సూచికలుగా నిలుస్తారని కృష్ణ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ కె.శోభన్ బాబు అన్నారు. పాతబస్తీలోనే కెబిఎన్ కళాశాల గ్రాడ్యుయేషన్ డే శనివారం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న శోభన్ బాబు మాట్లాడుతూ సమస్యలను సవాళ్లను ధైర్యంగా అంగీకరించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. తమ విశ్వవిద్యాలయం పరిధిలోని అత్యుత్తమ కళాశాలలో కేబీఎన్ ఒకటిగా నిలిచిందని చెబుతూ, విద్యతోపాటు సాంస్కృతిక,నైతిక, కళ, ఆధ్యాత్మిక రంగాలకు కేబీఎన్ కళాశాల ప్రాధాన్యత ఇవ్వటాన్ని ప్రశంసించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు కేవలం డిగ్రీలు సాధించటంతోనే విద్యాభ్యాసం పూర్తి కాదని చదివిన చదువులోని శంకరాభ్యాన్ని తెలుసుకొని దాన్ని ఆచరణలోకి తీసుకువచ్చినప్పుడే నేర్చుకున్న విద్యకు సార్ధకత ఏర్పడుతుందన్నారు. 17 కు పైగా డిగ్రీ కోర్సులతో సుమారు ఆరువేల మంది విద్యార్థులతో తమ కళాశాల నాక్ ఏ డబల్ ప్లస్ గ్రేడ్ సాధించి ఉన్నత విద్యా ప్రమాణాలు పాటిస్తోందని తెలియజేశారు. అనంతరం 2020 – 24 కాలానికి డిగ్రీ పూర్తి చేసిన 750 మంది విద్యార్థులకు ప్రొఫెసర్ శోభన్ బాబు కాన్వకేషన్ పట్టాలు ప్రదానం చేశారు. కెబిఎన్ కళాశాల సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాసు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ వి.సురేష్ సభలో పాల్గొన్నారు.

ప్రతిభను ప్రదర్శించేందుకే ఎల్ఎల్‌సి ప్రోగ్రాం

రేడియంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అవుతు మధుసూదన్ రెడ్డి

విజయవాడ : నున్న గ్రామంలోని రేడియంట్ హైస్కూల్‌లో శనివారం ఎస్ఎల్‌సి (స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లెడ్ విద్యాసంస్థలకు సంబంధించిన కిషోర్ ప్రశాంత్ లక్ష్మణ్, రేడియంట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు అవుతు మధుసూదన్ రెడ్డి, కరెస్పాండెంట్ అవుతు అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఒకరికొకరు సహకరించుకొని అవగాహనతో వారి ప్రతిభను ప్రదర్శించుకోవడానికి ఎస్–ఎల్‌సి ప్రోగ్రాం బాగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు ఇష్టమైన సబ్జెక్టులోని అంశాలను తీసుకొని తరగతిలో ఉన్న విద్యార్థులందరూ గ్రూపులుగా చర్చించుకుని ఆ అంశాన్ని చార్టుల ద్వారా చిత్రాల రూపంలో వారి తల్లిదండ్రులకు చక్కగా వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల తరగతుల్లో బోధించే బోధనా విధానాన్ని తల్లిదండ్రులకు వివరించే ప్రక్రియను చక్కగా నిర్వహించారు.



విద్యార్థుల ప్రదర్శనలు

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి - భవానీపురం : లయన్స్ క్లబ్ విజయవాడ మెడిక, శ్రీ ముకుంద ఫార్మాస్యూటికల్స్ అధినేత పి.హరినాథ ప్రసాద్ సహకారంతో ఆదివారం ఉదయం 9 గంటల నుండి ఒంటి గంట వరకూ విద్యాధరపురం సిమెంట్ రోడ్డులోని బెజవాడ రాజారావు హైస్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుంది. ఈ శిబిరంలో కంటి వైద్య నిపుణులు, ఎముకలు, కీళ్ళ వ్యాధి వైద్య నిపుణులు, జనరల్ వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు పాల్గొని సేవలు అందిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఉచితంగా మందులు, ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

సంకేతిక క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పొట్టి శ్రీరాములు చలవాది మల్లిఖార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశాలలోని యం.సి.ఏ విభాగం వారు నూతనంగా సంకేతిక క్లబ్‌ను శనివారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎస్.కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యం.సి.ఏ మొదటి, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్)– డా. కె. సురేష్ బాబు , వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్), డాక్టర్ ఎ.పతంజలి శాస్త్రి , డాక్టర్ ఎ.శ్రీనివాసరావు (ఐ. క్యూ.ఏ.సి), కంట్రోలర్ అఫ్ ఎగ్జామ్స్ డాక్టర్ ఎస్.మణికంఠ, సాంకేతిక క్లబ్ కోర్డినేటర్ కోరాడ శిరీషా, యం.సి.ఏ. విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ టౌన్, మండల గ్రామ ప్రజలకు పోలీసు వారి ముఖ్య సూచన ఆ గ్రామాల్లో, టౌన్‌లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు ప్రయత్నిస్తూ ఉన్నారని, ఈ నేపథ్యంలో మన చుట్టుపక్కలైన మధిర, ఇతర పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వరుస దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎసిపి తిలక్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విలువైన వస్తువులను ఊరు వెళ్ళేటప్పుడు లేదా మీరు ఇంటి వద్ద లేనప్పుడు బ్యాంకు లాకరులో భద్రపరుచుకోవాలని కోరారు. కొద్ది రోజులు పాటు గ్రామం విడిచి వెళ్లేవారు పోలీస్‌స్టేషన్లో ఉచితంగా అందుబాటులో ఉన్న ఎల్‌హెచ్‌ఎం ఎస్ అను అప్లికేషన్ ద్వారా మీ ఇంటిపై నిరంతర నిఘా ఏర్పాటు చేసుకోవాలని కోరారు.సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

నారాయణరావుకు వీడ్కోలు

ప్రజాశక్తి - నందిగామ : అడవిరావులపాడు మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిఆర్‌టియు నాయకులు గడ్డం నారాయణరావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు ఘనంగా వీడుకోలు పలికారు. శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అడవిరావుల పాడులో మూడు సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్న నారాయణ రావు క్రమశిక్షణ, అంకితభావం గల అధ్యాపకునిగా గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగారన్నారు. 1989లో ఎస్‌జిటిగా లచ్చపాలెం ప్రాథమిక పాఠశాల విధుల్లో చేరారన్నారు. నారాయణ రావును ఉపాధ్యాయులు, విద్యార్థులు చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పుష్పవతి, బెనర్జీ రాజ్యలక్ష్మి,మానస పాల్గొన్నారు.

వర్షంతో రైతులకు కష్టాలు



గుడ్లవల్లేరు మండలంలో తడిసిన ధాన్యం బస్తాలు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం ప్రాంతంలో శనివారం వానప డటంతో రైతులు ఆందోళన చెందు తున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన ఆ పంట నోటి దగ్గరకు వచ్చే సమయంలో వాతావరణంలో మార్పులు రావడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. విరగపండిన పంటను చూసి సంతోష పడిన రైతులు ప్రస్తుతం పొలం గట్టున కూర్చుని పంట దక్కుతుందో లేదోనని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా రెండు రోజుల పాటు ఒక మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందన్న వాతావ రణశాఖ హెచ్చరికలతో పంటను ఎలా దక్కించుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. నేలవాలిన పైరు ఎక్కువ రోజులు కోయకుండా ఉంటే మొలకలు వచ్చే అవకాశం ఉండ డంతో విచారం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కోసిన పంట విక్రయాలు కాలేదు. తేమశాతం నిబంధనతో కొంత మంది రైతులు ధాన్యాన్ని ఆరబెట్టగా మరికొం దరు బస్తాల్లోకి ఎత్తి ఉంచారు. వర్షాలు ఎక్కువైతే పంట ఏమవుతుందోనని దిగులు చెందుతున్నారు. చిన అవుటపల్లి నుంచి విజయ వాడ వెళ్లే కొత్త జాతీయ రహదారి వెంబడి మర్లపాలెం, బీబీగూడెం, కొండపవులూరు, పట్నం, గోపవరపుగూడెం, సూరంపల్లి ఇలా అన్నిచోట్ల ధాన్యం బస్తాల నిల్వలు ఉన్నాయి. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ** : బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం ప్రభావంతో దివిసీమలో రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది. తీరా పంట చేతికి వచ్చే సమయానికి తుఫాను రూపంలో మరోసారి వర్షాలు కురుస్తుండడంతో చేతికొచ్చిన పంట నీళ్ల పాలవుతోంది. శుక్రవారం కురిసిన వర్షంతో రైతాంగం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు** : వాయుగుండం ప్రభావంతో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రైతులు నష్టపోయారు. కష్టించి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వర్షాలు రావడంతో వరి పంట, ధాన్యం నీట మునిగి రైతాంగం నష్టపోయింది. చాలామంది రైతులు మిషన్లతో వరి పంటను పోయించి ధాన్యాన్ని ఒడ్డుకు చేర్చుకున్నారు. ఆ ధాన్యాన్ని రోడ్లపై రాశులు పోసి ఆరబెట్టి సంచుల్లో నింపె సమయానికి వర్షం ప్రారంభమైంది. కొంత మంది రైతులు ధాన్యాన్ని సంచుల్లోకెక్కి రోడ్లపై పరదాలతో కప్పించారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల:** పమిడిముక్కల మండలంలో శనివారం కురిసిన వర్షానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండలంలోని లంకపల్లి, మంటాడ, గురజాడ, కష్ణాపురం గ్రామాల్లోని రైతులు వరి ధాన్యానికి పట్టాలు కప్పారు. కౌలు రైతులు వర్ణాణాతీతంగా ఉన్నాయి.



గుడ్లవల్లేరు, అవనిగడ్డలలో నేలవాలిన వరి



రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అకాల వర్షాలతో కష్టపడి పండించుకున్న పంట తుఫాను వల్ల తడిసిపోగా ఆ ధాన్యాన్ని ప్రభుత్వం గిట్టుబాటు ధర చెల్లించి తక్షణమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వైసిపి అభిమాని బడే గౌతం డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అని, రైతు లేనిదే దేశం లేదని పెద్దలు ఉపన్యాసాలు చెబుతుంటారని పెరిగిన ఎరువుల ధరలతో పాటు కూలి రేట్లు కూడా పెరగటం దానికి తోడు ప్రకతి వైపరీత్యాలు రైతులను తీవ్రంగా దెబ్బతీయడంతో వీటన్నిటిని ఎదుర్కొని చెమటోడ్చి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. వ్యవసాయం తప్ప మరేదీ చేయలేని దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వం లో వడ్ల బస్తాకు రూ 2000,2100 ధర పలకగా ఇప్పుడు 1400 నుండి 1500 వరకు మాత్రమే కొనుగోలు చేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఈ సమస్యను పట్టించుకోని రైతులకు న్యాయం చేయాలని గౌతం కోరారు

ధాన్యం కొనుగోళ్లలో అలసత్వం వద్దు : జెసి

- 'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-పెడన : ధాన్యం కొనుగోళ్లపై అలసత్వం వహిస్తే సహించేది లేదంటూ కష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ శనివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం 'రోడ్డుపైన ధాన్యం' అన్న శీర్షికన ప్రజాశక్తిలో వెలువడిసిన సంగతి పాఠకులకు తెలిసిందే. దీనిపై గీతాంజలి శర్మ స్పందించారు. పట్టణ పరిధిలోని మార్కెట్ యార్డ్‌లో ఉన్న రైతు సేవ కేంద్రాన్ని ఆమె సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి ధాన్యాన్ని ఎగుమతి, దిగుమతులు చేయొద్దంటూ మండల వ్యవసాయ, రెవెన్యూ శాఖలతో పాటు పలువురికి ఆదేశించారు. నియోజకవర్గ, మండల ప్రాంతాల్లో ఉన్న రైస్ మిల్లులకే ధాన్యాన్ని కేటాయించాలని ఆమె పేర్కొన్నారు. రైతులకు కావాల్సిన సంచులు, టార్పిలిన్ పరదాలు తో పాటు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. ఇలాంటి దుస్థితి మున్ముందు చోటు చేసుకోకూడదని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల పరిధిలోని నందమూరి రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి సంబంధిత సిబ్బంది రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.



పెడనలో మండల వ్యవసాయ అధికారి, తాసిల్దార్ కు సూచనలు ఇస్తున్న జెసి గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం, అంగలూరు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకులోని ఆర్.ఎస్.కె కేంద్రాన్ని జెసి గీతాంజలిశర్మ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు కవుతరం కొనుగోలు కేంద్రం నుండి వాహనాలపై గుడివాడకు ధాన్యాన్ని తరలించగా అక్కడ దిగుమతి చాలా వ్యవధి పడుతుందని జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. సమయం పట్టకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మండల తాసిల్దార్ డీ లోకరాజు, మండల వ్యవసాయ అధికారి లోయ సునీల్, సీఈవో భరత్ కుమార్, వీఆర్వో మల్లికార్జునరావు, సహకార బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి

ప్రజాశక్తి మోపిదేవి : రాష్ట్ర భూగర్భ వనరులు గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ్ ప్రసాదరావు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. నాగ పుట్ట వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం మంత్రి స్వామి దర్శనం చేసుకుని స్వామిసేవలో పాల్గొన్నారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు స్వామి చిత్రపటం శేష వస్త్రాలు అందించి ఘనంగా సన్మానించారు. స్థానిక నాయకులు జనార్దన్ రావు నాగేశ్వరరావు రత్నగిరి తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి-గన్నవరం : అయోధ్య అపార్ట్మెంట్లో భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించే వరకు పోరాటం చేయాలని సిఐటియు మండల నాయకులు మోటమర్రి నాగ బ్రహ్మచారి అన్నారు. అధికారులు, యాజమాన్యం దిగొచ్చేవరకు వెనక్కి తగ్గేది లేదన్నారు. అపార్ట్మెంట్ వద్ద భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన ఆందోళన శనివారం కూడా కొనసాగింది. బ్రహ్మచారి మాట్లా డుతూ కార్మికులకు కోట్ల రూపాయలు ఎగనామం పెట్టేందుకు యాజమాన్యం ప్రయత్నించడం దుర్మార్గమైన చర్య అన్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని కార్మికుల జీవితాలతో ఆటలు ఆడుకోవడం సరికా దని, యాజమాన్యం తక్షణం రంగంలోకి వచ్చి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికులేగా అని నిర్లక్ష్యం వహిస్తే పోరాటం ఉదతం చేస్తామని, ఒక్కొక్కడి డొక్కా పగలగొడతామని హెచ్చరించారు. కార్మికులంతా సంఘటితంగా ఉండిన్యాయపోరాటంలో ముందుకు సాగాలన్నారు. సిఐటియు నాయకులు చెరువుగట్టు ప్రసాద్, మరియదాసు, మిరప నాగేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రహ్మచారి



జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - గుడివాడ : జాతీయస్థాయి పోటీలకు ఎన్టీఆర్ స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు ఎంపిక కావడం గొప్ప విషయమని ఎన్‌టిఆర్ స్టేడియం ఉపాధ్యక్షులు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు మంగళగిరిలో జరిగిన 36వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ స్కేటింగ్ పోటీల్లో పాల్గొన్న ఎన్టీఆర్ స్టేడియం క్రీడాకారుల్లో 52 మంది ప్రతిభ చూపి బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించారన్నారు. పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకాలు సాధించిన 16మంది స్టేడియం స్కేటింగ్ క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. డిసెంబర్ 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు కోయంబత్తూరులో జరిగే 36వ నేషనల్ ఛాంపియన్ షిప్ రోలర్ హాకీ స్కేటింగ్ పోటీలకు వివిధ విభాగాల్లో 16 మంది స్టేడియం క్రీడాకారులు ఎంపిక కావడం సంతోషకరమన్నారు. వీరితో పాటు స్టేడియం కోచ్ రాజు జాతీయ స్కేటింగ్ కోచ్‌గా ఎంపికవడం మరో విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో స్కేటింగ్ క్రీడాకారులు, స్టేడియం మేనేజర్ సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ టీంల ఎన్నిక



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : జవహర్ లాల్ టెక్నాలజీ యూనివర్సిటీ కాకినాడ వారు స్థానిక ఎస్ఆర్‌జిఈసి కళాశా లలో డిసెంబర్ 1,2 తేదీలలో యూనివర్సిటీ అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ పురుషుల, స్త్రీల పోటీలు, యూనివర్సిటీ టీము సెలక్షన్ జరుగుతాయని కళాశాల ప్రిన్సిపల్, టోర్నమెంట్ చైర్మన్ డాక్టర్ బి కరుణ కుమార్ శనివారం తెలిపారు. ఈ పోటీలలో యూనివర్సిటీ అనుబంధ కళాశాలల నుండి 100 మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు పర్యవేక్షకులుగా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డాక్టర్ జి శ్యామ్ కుమార్, సెలక్షన్స్ కమిటీ మెంబర్లుగా డాక్టర్ టి ఎస్ వి రమణ, విజ్ఞాన్ కళాశాల విశాఖపట్నం, డాక్టర్ సత్తార్ ఖాన్ ఇమ్రాన్ కళాశాల నుండి పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు ఆర్గనైజెనింగ్ సెక్రెట రీగా ఎం శివశంకర్, వ్యాయామం అధ్యాపకులు జి వెంకటేష్, వివిధ కళాశాలల కోచ్ లు మేనేజర్స్ పాల్గొంటారని తెలిపారు.

14న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల న్యాయ సేవ సాధికార కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా సాధికార కమిటీ చైర్మన్, బంటుమిల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్ ఏం భాస్కర రావు కోరారు. ఈ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులు వారి కేసులలో రాజీ పడ్డదగ్గ కేసులను రాజీ చేసుకోవచ్చన్నారు. అలాగే సివిల్, ఎక్సైజ్ తదితర కేసులలో ఇరు పార్టీలు వారి ఒప్పందం మేరకు రాజీచేసుకుని లోక్ అదాలత్ ద్వారా సమన్యాయం పొందవచ్చు అన్నారు. తద్వారా ఇరు పార్టీలకు వారి విలువైన సొమ్ము, సమయం లోక్ అదాలత్ రాజీమార్గం ద్వారా ఆదా అవుతుందన్నారు.

విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం

ప్రజాశక్తి - కంచికచర్ల : విద్యార్థులు, యువత డ్రగ్స్ బారినపడితే అది వారి భవిష్యత్తుపై పెనుప్రభావం చూపుతుందని, వారిలో నేర ప్రవృత్తి పెరగడమే కాకుండా క్రైమ్ రేట్ కూడా పెరుగుతుందని కంచికచర్ల ఎక్సైజ్ సిఐ అష్రఫన్నిసా విద్యార్థులకు సూచించారు. కంచికచర్ల గొట్టుముక్కల రోడ్డులోని మహర్షి ఒకేషనల్ జూనియర్ కాలేజిలో శనివారం ఎక్సైజ్ సిఐ అష్రఫన్నిసా, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ షేక్ ఖాసిం అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎక్సైజ్ సిఐ అష్రఫన్నిసా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషిస్తుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కొందరి యువశక్తి నిర్వీర్యం కావడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్ఐ షేక్ గాలిబ్, కళాశాల చైర్మన్ షేక్ ఖాసిం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఆర్ఎఫ్ టైర్స్ అండ్ సర్వీస్ షోరూమ్ ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ రైతు పేట సెంటర్లో నందిగామలో ఎంఆర్ఎఫ్ టైర్స్ అండ్ సర్వీస్ షోరూమ్‌ను కంపెనీ రీజినల్ సేల్స్ మేనేజర్ రేను వర్సే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. జిల్లా మేనేజర్ ఈశ్వర్.కె, నందిగామ ఎంఆర్ఎఫ్ షోరూమ్ నిర్వాహకులు రవి తదితరులు పాల్గొన్నారు. నాణ్యత, మన్నికకు చిరునామా ఎంఆర్ఎఫ్ అని అతిథులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

నందిగామ మున్సిపాల్టీ అభివృద్ధికి రూ.4కోట్లు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం గురువారం ఇన్‌చార్జ్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. నందిగామ మున్సిపాలిటీ పరిధిలో రూ.4.13 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ ఇవి రమణ బాబు తెలిపారు. ప్రతి వార్డుకు రూ.5 లక్షలు చొప్పున నిధులు కేటాయిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ప్రతి వార్డులో తాగునీరు, సిసి రోడ్లు, డ్రెయినేజీ తదితర మౌలిక సదుపాయాలు కల్పించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పర్యావరణ కాలుష్యంపై విచారణ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : నవంబర్ 4న వార్తా పత్రికలో వచ్చిన వార్తలకు అనుకూలంగా స్పందించి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ సుమోటాగా కేసు నమోదు చేసింది. ఎన్టీటీపీస్ పొల్యూషన్ బారిన పడిన ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామాల ప్రజల తరుపున కేసు నమోదు చేసింది. 1981 పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 నిబంధనలను ఉల్లంఘించినందున ఎన్‌జిటి కేసు నమోదు చేసింది. ఎన్‌జిటి పిటిషన్‌లో కాలుష్య నియంత్ర మండలి, పర్యావరణ, అటవీ శాఖ, విజయవాడ జిల్లా మెజిస్ట్రేట్లను ప్రతివాదులుగా చేసినట్లు తెలుస్తోంది. తదుపరి విచారణ తేదీ జనవరి 10కి వారం రోజులు ముందు ట్రిబ్యునల్‌లో సదరన్ జోనల్ బెంచ్ ముందు అఫిడవిట్ ద్వారా స్పందన తెలియజేయాలని ప్రతివాదులను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశించింది. తదుపరి చర్యల నిమిత్తం దరఖాస్తులును ఎన్‌జిటి చెన్నైలోని దక్షిణ జోనల్ బెంచ్‌కు బదిలీ చేసింది.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాశక్తి - మైలవరం : మండలంలోని పుల్లూరులో శనివారం ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎంఎల‌ఎ కె.సంధ్యా రాణి, ఎఎంసి మాజీ చైర్మన్ వజ్రాలకుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ తుపాన్ ప్రభావం నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని తడవకుండా కాపాడుకోవాలన్నారు. గోనెసంచులు అందుబాటులో ఉన్నాయని కావలసినవారు పిపిసిలలో సంప్రదించాలని సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. పిఎసిఎస్ సెక్రటరీ కృష్ణ, సిబ్బంది, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక డాక్టర్ ఎల్‌హెచ్‌ఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించి మానవహారం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ బాధితులను చిన్న చూపుకూడదన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో రూ.6.29 కోట్లు కుంభకోణం

జడ్‌పిటిసి వేల్పుల ప్రశాంతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో రూ.ఆరు కోట్ల 29 లక్షల 63 వేల 397లు కుంభకోణం జరిగిందని జడ్‌పిటిసి వేల్పుల ప్రశాంతి ఆరోపించారు. శనివారం విజయవాడ జలవనరుల శాఖ కార్యాలయం రైతు శిక్షణ కేంద్రం భవనంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశం (డీఆర్సీ)లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గంలో జూన్ 9 నాటికి వివిధ డంపింగ్ యార్డుల్లో నాలుగు లక్షల 48 ఇసుక నిల్వ ఉందని ఈ ఇసుక నంతను ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 2 97 రూపాయలకు అమ్మకాలు పూర్తయ్యాయని అన్నారు. ఇసుక నిల్వకు సంబంధించి మైనింగ్ శాఖ అధికారుల సమాచారం ప్రకారం 13 కోట్ల 41, 43,000 659లు జమ పడాల్సి ఉండగా ప్రభుత్వానికి మైనింగ్ శాఖ అధికారుల సమాచారం ప్రకారం ఏడు కోట్ల 11 లక్షల 80 వేల 269 రూపాయలు మాత్రమే జమ పడిందని మిగతా 6 కోట్ల 29 లక్షల 63 వేల 397 రూపాయలు అవినీతి జరిగిందని



డిడిఆర్‌సి సమావేశంలో నిరసన తెలుపుతున్న జడ్ పిటిసి వేల్పుల ప్రశాంతి

అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎటువంటి చర్యలు లేవని జిల్లా పరిషత్తు సభ్యురాలు వేల్పుల ప్రశాంతి శనివారం జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీశారు. ఆమెకు జిల్లా పరిషత్‌లో ఉన్న మిగిలిన సభ్యులు కూడా మద్దతునిచ్చారు. దీనిపై పదేపదే ఆధారాలు అడుగుతున్నారని ఆధారాలు స్పష్టంగా రికార్డుగా కనిపిస్తున్నా మంత్రి గానీ, జిల్లా కలెక్టర్ గాని స్పందించడం లేదని ప్రశాంతి ఆరోపించారు. చందాపురం వద్ద బైపాస్ రోడ్డుకు ఎర్రమట్టిని పెద్దవరం రాఘవాపురం తదితర గ్రామాల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా తోలటం వలన ప్రభుత్వానికి లక్షల్లో నష్టం వాటిల్లిందని చెప్పినా స్పందించకపోవడం శోచనీయమన్నారు అనధికారికంగా ఎర్ర మట్టి తోలకాలపై కూడా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వెంటనే ఈ రెండు సమస్యలపై విచారణ చేపట్టాలని ప్రశాంతి విజ్ఞప్తి చేశారు.

వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు



ధర్నా చేస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గ్రామ, వార్డు వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని, ప్రతినెలా 10 వేల వేతనం చెల్లించటంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎ.వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో వాలంటీర్లు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బకాయి వేతనాలు చెల్లించాలని, అధికారంలోకి రాకమునుపు కూటమి ప్రభుత్వం 10 వేల వేతన హామీ నెరవేర్చాలని, వాలంటీర్ల విధివిధానాలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన వారు కూడా వాలంటీర్లుగా రాష్ట్రంలో పనిచేయడం జరిగిందని కేవలం 5 వేల గౌరవ వేతనానికి 5 ఏళ్లుగా పనిచెయ్యడానికి లక్షలాది మంది సిద్ధపడ్డారంటే నిరుద్యోగ సమస్య ఏ స్థాయిలో ఉన్నదో ప్రభుత్వం అర్థం చేసుకోవాలన్నారు. వాలంటీర్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యను పరిశీలించి పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ జాహ్నవికి అందజేశారు. కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, వాలంటీర్లు చట్టి రవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు శూన్యం

తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు పట్టణంలో కోతులు కుక్కలు బెడద ఎక్కువగా ఉన్నాయని, వాటి నివారించమని అనేకసార్లు కౌన్సిల్ మీటింగ్ లో చెప్పినప్పటికీ చర్యలు శూన్యంగా కనిపిస్తున్నాయని టిడిపి కౌన్సిలర్ హుస్సేన్ తెలిపారు. వీటి బారినపడి చిన్నారులు సైతం గాయాలు పాలవుతున్నారని చెప్పారు. వీటి నివారణా చర్యలకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయ్ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. విద్యాలయాలు జాతీయ నేతల విగ్రహాలు ఉండి నిత్యం ప్రయా ణికులతో రద్దీగా ఉంటున్న మధిర రోడ్డులో పెట్టిన మద్యం దుకాణాన్ని తొలగించాలి 15వ వార్డ్ కౌన్సిలర్ మోదుగు ప్రసాద్ పేర్కొన్నారు. పి.టీ.కొత్తూరులో ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమికి పంచాయతీ బోర్డు పెట్టి ఫెన్సింగ్ వేయాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. తన వార్డు పరిధిలో 30 వీధిలైట్లు వెల్లడం లేదని అనేకసార్లు



కౌన్సిల్ సమావేశంలో హాజరైన కౌన్సిలర్లు

చెప్పినప్పటికీ లైట్లు వేయటం లేదని 12వ వార్డు కౌన్సి లర్ గుమ్మా వెంకటేశ్వరి చెప్పారు. కౌన్సిలర్లు చెప్పిన సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని కమిషనర్ లోవరాజు తెలిపారు.

పెరిగిపోతున్న అవినీతి బిల్లులపై కౌన్సిలర్ల ఆగ్రహం

ప్రజాశక్తి జగ్గయ్యపేట: పట్టణ పురపాలక సంఘంలో పెరిగిపోతున్న అవినీతి బిల్లులపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన శనివారం సాధారణ సమావేశం జరిగింది. ఈ సాధారణ సమావేశంలో వైస్ చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీ జున్నీసా, కౌన్సిలర్లు వట్టెం మనోహర్ లు మున్సిపాలిటీలో జరుగుతున్న పనులపై వారు పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ ఈ మున్సిపల్ కౌన్సిల్ పాలనలో దాదాపు రెండు కోట్ల రూపాయలను చెల్లించినట్లు తెలిపారు. వాస్తవంగా జరిగిన పని ఏమీ లేకపోయినా బిల్లులు ఏ విధంగా చెల్లించారు అర్థం కావటం లేదని ప్రశ్నించారు. జెసిబి లకు చెల్లించిన బిల్లు పరిశీలిస్తే రెండు జెసిబిలను కొత్తగా మునిసిపాలిటీ కొనుగోలు చేయవచ్చని



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అన్నారు. పారిశుధ్య విభాగంలో మూలన పడిన యంత్రాలను. వాహనాలను తక్షణమే మరమ్మత్తులు చేయిం చాలని కోరారు. చైర్మన్ రాఘవేంద్ర సమాధానం ఇస్తూ జెసిబిల పేరుతో వచ్చే బిల్లులన్నింటిని చెల్లించకుండా నిలిపివేయాలని కమిషనర్ రామ్మోహన్‌కు సూచించారు. హాఫి జున్నిసా మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మున్సిపల్ నిధులను కాంట్రాక్టర్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. వీరి వాదనకు చైర్మన్ రాఘవేంద్ర మద్దతు పలికారు. నామినేషన్ పద్ధతిపై జరిగే పనులను అత్యవసరంగా ఉన్న వాటికే తప్ప మిగిలిన వాటికి ఉపయోగించవద్దని సూచించారు. ఈ సమావేశంలో డిఈఈ కరీముల్లా, ఏఈ అహమద్, రెవెన్యూ అధికారి శ్రీనాథ్,శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు పాల్గొన్నారు.

గోవుల షెడ్డుకు విరాళం

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన నెమలి శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో గోవుల షెడ్డు నిర్మాణానికి రూ.లక్ష విరాళం వచ్చినట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లికి చెందిన లగ్గాని కృష్ణకుమారి జ్ఞాపకార్థం కుమార్తె నడిపల్లి విజయకుమార్ దంపతులు నగదును శనివారం అందజేశారు.

బాల్య వివాహాలు నిరోధించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం : సమాజంలో బాల్యవివాహాలు కొనసాగితే మానవాళికి నష్టం చేకూరుతుందని తిరువూరు ప్రిన్సిపల్ సివిల్ జూనియర్ జడ్జి మోతిలాల్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎపి మోడల్ స్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. చిన్న వయసులో వివాహం చేస్తే పుట్టే బిడ్డలు ఆరోగ్యవం తంగా ఉండకపోగా, తల్లిదండ్రులకు అనేక నష్టాలు వాటిల్లుతాయని వివరించారు. న్యాయవాదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పట్టణానికి చెందిన విఆర్ఒ నరసింహారావు (49) శనివారం విధులు నిర్వహిస్తూ గుండె పోటుతో మృతి చెందారు. పెనుగంచిప్రోలు మండలం తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉండగా గుండెపోటు రాగా కార్యాలయం సిబ్బంది 108 సహాయంతో నందిగామ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నందిగామ ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు మృతి చెందినట్లు నిర్ధారణ చేశారు. తోటచర్ల గ్రామంలో విఆర్ఒ నరసింహారావు విధులు నిర్వహిస్తున్నారు.




గ్రామ వాలంటీర్ల సంఘం నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండల గ్రామ వాలంటీర్ల సమావేశం శనివారం స్థానిక ఎన్‌జిఒ కార్యాలయంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వాలంటీర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షుడుగా డూండి, ప్రధాన కార్యదర్శిగా చట్టి రవీంద్ర, ఉపాధ్యక్షులుగా ఎస్.కె.హిమామిహాసిన, ఎన్.నాగలక్ష్మి, కె.అగర్వాల్, సహాయ కార్యదర్శులు సిహెచ్.చిట్టిబాబు, కె.దుర్గాప్రసాద్, డి.స్వప్న, కోశాధికారి–గా కె.రాధారాణి, కమిటీ సభ్యులుగా, ఎస్.జీవకుమారి, సిహెచ్.నాగవాహిని, దుర్గాప్రసాద్, జి.రాజు, ఎం.శ్రీలక్ష్మి, మాధవి, నాగమణి, బోస్, విజయ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం.సోమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విజయబాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : నాగులూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.వి.వి.సత్య నారాయణ (విజయబాబు) పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గుంటక ప్రణయ్ కుమార్ రెడ్డి, నరెడ్ల బాలకృష్ణారెడ్డి, ఉయ్యూరు కృష్ణారెడ్డి, కోటిరెడ్డి, ఉయ్యూరు రాజు చిట్టేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) శుభాకాంక్షలు తెలిపారు.

పింఛన్లు పంపిణీ



బందరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న మంత్రి కొల్లు, ఎంపి తదితరులు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పేద ప్రజల పక్షాన నిలబడి వారి ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శనివారం మచిలీపట్నం నగరంలోని 46 వ డివిజన్ నారాయణపురం శ్రీ కోదండ రామాలయం వద్ద రాష్ట్ర మంత్రి కొలు రవీంద్ర, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరిలతో కలిసి పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ డిసెంబర్ ఒకటో తేదీన సెలవు కావడంతో పింఛను లబ్ధిదారులు ఇబ్బంది పడకూ డదనే ఉద్దేశంతో ఒకరోజు ముందుగానే శనివారం పింఛ న్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, 46వ వార్డు సచివాలయ కార్యదర్శులు డాక్టర్ శివమణి,శిరీష, రాజేంద్ర శ్రీనివాసరావు, జనసేన నాయకులు బండి రామకష్ణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నాగాయలంక :** శనివారం ఉదయ 6 గంటలకే పిన్షన్ పంపిణీ ఉద్యోగి జగదీష్‌తో కలిసి టీడీపీ నేత ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఒకరోజు ముందు గానే పిన్షన్ల పంపిణీ చేయడం పట్ల పింఛనుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని లకనం తెలిపారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంచాయతీ, సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు. మండలంలో శనివారం మధ్యాహ్నానికి 94 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీవో విజయసారథి తెలిపారు.



నాగాయలంక మండలంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

బంటుమిల్లి మండల కార్యదర్శిగా మాజేటి శ్రీనివాసరావు



ప్రజాశక్తి-బంటుమిల్లి : బంటుమిల్లి మండల సిపిఎం నాలుగో మహాసభ వెంట్ర పాటీ గంగా నాగేశ్వరరావు నగర్‌లో గుండా బత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో గౌరిశెట్టి నాగేశ్వరరావు, మాజేటి పద్మ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ మహాసభలో మండల కార్యదర్శిగా మాజేటి శివ శ్రీనివాసరావుని మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మొత్తం 11 మందితో మండల కమిటీ ఎన్నుకున్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై, కార్మిక, రైతాంగ సమస్యలపై ముఖ్యంగా స్థానిక సమస్యలపై పనిచేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ మహాసభ కి ముఖ్య అతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వై నరసింహారావు హాజరై ప్రసంగించారు. ఈ మహాసభ నాలుగు తీర్మానాలను ఆమోదించింది. బంటుమిల్లిలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని, రైతులు పండించిన ధాన్యాన్ని తేమశాతం లేకుండా కొనుగోలు చేయాలని, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ముల్లపర్రు సర్పంచ్ బొడ్డు మంగమ్మ, లంకదాసుల సుజాత, పోసిన మల్లేశ్వరి, లంకదాసుల అజయ్ ఘోష్, బొడ్డు నాగరాజు, వంగలరాజు, వెంట్రుపాటి శ్యామ్‌పాల్గొన్నారు



కోడూరు మండలంలో ధాన్యం రాసులు పరిశీలిస్తున్న కూటమి నేతలు

ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండలంలో అకాల వర్షాలు కారణంగా పడిపోయిన పొలాలను, కోడూరు పెట్రోలు బంకు వద్ద వున్న ధాన్యం రాశులను కూటమి నేతలు శనివారం పరిశీలించారు. రైతుల సమస్యలను అధికారుల దష్టికి, అవనిగడ్డ శాసనసభ్యుల దష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కోట రాంబాబు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు పలువురు రైతులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** మండలంలోని గూడూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతన స్వామి శనివారం పంపిణీ చేసారు. రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్,వార్డు సభ్యులు అమరారపు వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు, ఏఎన్ఎం హేమలత పాల్గొన్నారు.

రామచంద్రమ్మ జీవితం ఆదర్శనీయం



ప్రజాశక్తి-గన్నవరం : చదువు విలువ తెలిసిన గొప్ప వ్యక్తి రామచంద్రమ్మ అని వికేఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు అన్నారు. శనివారం వి.కె.ఆర్ కళాశాల యాజమాన్య కమిటీ మాజీ అధ్యక్షురాలు మొటపర్తి రామచంద్రమ్మ జయంతి వేడుకలను కేసరపల్లి లోని కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల ప్రతిభ పోటీలు పెట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రామ చంద్రమ్మ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గన్నవరం ప్రాంతంలో పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం వికేఆర్ కళాశాలను ఇక్కడ ఏర్పాటు చేయడంలో ఆమె ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. వేలాదిమంది విద్యార్థులు ఈ కళాశాలలో చదువుకొని ఉన్నత భవిష్యత్తును పొందారని గుర్తు చేశారు. కళాశాలలో టాపర్ విద్యార్థులకు యాజమాన్య కమిటీ అధ్యక్షులు వెంకట్ మొటపర్తి, కార్యదర్శి జి. ఎల్ఎస్ ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పిల్లలకు వ్యాసరచన పోటీలు పెట్టిప్రతిభ చాటిన వారికి సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్ర మంలో అధ్యాపకులు నవీన్ కుమార్, తేజాకుమారి, సత్య సాయి సేవ మండలి సభ్యులు పాల్గొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : స్థానిక టెలిఫోన్ నగర్‌లోని ఉన్న అయ్యప్ప స్వామి దేవస్థానంలో శనివారం కార్తీక మాసం సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, కష్ణా జిల్లా కళింగ సాధికార కమిటి అధ్యక్షులు సింగవరపు ప్రభాకర్‌రావు, గురుస్వామి శ్రీరాములు, కిషోర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మతాల మధ్య చిచ్చుపెట్టడం తగదు

ప్రజాశక్తి - గుడివాడ : మతం మారినంత మాత్రాన కులం మారదని, చర్చికి వెళ్ళే ఎస్సీలను బిసిలుగా గుర్తిస్తూ న్యాయస్థానాలలో తీర్పులు ఇస్తున్నారని, ఇలాంటి చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తామని దళిత నాయకులు పొంగులేటి జయరాజు అన్నారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో దళిత నాయకులు కంచర్ల సుధాకర్, దారం కరుణాకర్, సాదే విజయబాబులతో కలసి పొంగులేటి మాట్లాడుతూ ఇటీవల మద్రాస్ కోర్టులో చర్చికి వెళ్ళే వారు దళితులు కాదని బిసిలు అవుతరాని తీర్పునిచ్చారన్నారు. నరేంద్రమెడి ప్రధాని అయిన తరువాత కుల మధ్య చిచ్చు, మతాలమధ్య చిచ్చు పెడుతూ మనువాధులను పెంచి పోషిస్తున్నారన్నారు. ఇతర కులాలకు చెందిన వారు క్రైస్తవులుగా మారితే వారి కులం మారటంలేదని, దళితులు మాత్రం చర్చికి వెళితే వారిని మాత్రం బిసిలుగా గుర్తించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ సమావేశంలో నాయకులు తంటేపూడి అనిల్, మెండా మధుబాబు, పాస్టర్లు ధనరాజ్, ఏసుపాధం, తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను కించపరిచే విధంగా మాట్లాడటం పద్ధతి కాదు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కార్మికుల బతుకు తెరువును చూసి వైసీపీ ప్రభుత్వం ఓర్వలేక పోతుందని జిల్లా టిడిపి దళిత నాయకులు మట్టా అమత బాబు, దేవరపల్లి నాగరాజు అన్నారు. మండలంలోని చాగంటిపాడు గ్రామంలో శనివారం పత్రికా సమావేశంలో వారు మాట్లాడారు. పామర్రు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్‌తో పాటు వైసిపి నాయకులు శుక్రవారం మండలం వచ్చి ఇసుక కార్మికులను కించపరిచే విధంగా మాట్లాడటం మంచి పద్ధతి కాదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇసుక కార్మికులకు పని దొరుకుతుందని, ఎవరి మీద ఆధారపడకుండా ఇసుక కార్మికులు పనిచేసుకునే కుటుంబ పోషణ సాగిస్తున్నారని అన్నారు. ఇసుక కార్మికుల జీవితాల్లో బురదజల్లే విధంగా మాట్లాడటం వైసీపీ నాయకులకు తగదన్నారు. ఇసుక కార్మికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇసుక కార్మికులు, మేస్త్రీలు నందేటి అశోక్, కొవ్వల శ్రీకాంత్ కార్మికులు పాల్గొన్నారు.



'మీకోసం' అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కు వచ్చే అర్జీలను చాలా జాగ్రత్తగా పర్యవేక్షించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ క్షేత్రాధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి క్షేత్రాధికారులతో మీకోసం కార్యక్రమం అమలుపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) అంటే చాలామంది సాధారణంగా తీసుకుంటున్నారని దీంతో చాలా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని గ్రహించాలన్నారు. రాష్ట్ర రాజధానికి జిల్లా దగ్గరగా ఉన్నందున ప్రభుత్వ విధానాల అమలుపై అందరి దష్టి ఉంటుందన్నారు. దీనిని చాలా తీవ్రంగా పరిగణించి శ్రద్ధగా పర్యవేక్షించాలన్నారు. అందరూ మండల స్థాయి అధికారులు ప్రతి సోమవారం ఉదయం 9:30 గంటలకే తహసిల్దార్ కార్యాలయానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మీకోసం కు వచ్చే ప్రతి అర్జీ పి జి ఆర్ ఎస్ వెబ్సైట్ లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. చాలా మండలాల్లో అప్లోడ్ చేయక సున్నా అర్జీలు అని ఉంటుందన్నారు. ఏ ఒక్కరు కూడా అర్జీలు తీసుకొని రావడం లేదా అని ప్రశ్నించారు. పింఛను, రేషన్ కార్డు కావాలని వచ్చినప్పుడు ఇప్పుడు కాదని చెప్పి పంపుతున్నట్లు తన దష్టికి వచ్చిందన్నారు. అలా కాకుండా ఇకపై వారు అటువంటి దరఖాస్తులు వచ్చినప్పుడు తీసుకొని వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని, విచారించి సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తహసిల్దార్లు ఎంపీడీవోలు వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పలుచోట్ల వనసమారాధనలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : మండల పరిధిలోని పులిగడ్డ గురుకుల పాఠశాలలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ ఎన్ శివశంకరరావు పాల్గొని విద్యార్థులకు తరచూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్తేజాన్ని కల్పించవచ్చునన్నారు. అదేవిధంగా పులిగడ్డ ఇరిగేషన్ కార్యాలయం వద్ద అవనిగడ్డ సబ్ కోర్టు ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ కోర్ట్ సీనియర్ సివిల్ జడ్జ్ బాబు నాయక్ దంపతులు పాల్గొని ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు సహకా రఘురాం ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు మత్తి వెంకటేశ్వరరావు, వల్లభనేని రామారావు, పరుచూరి రాఘవేంద్రరావు, బార్ అసోసియేషన్ నాయకులు రాయపూడి వేణుగోపాలరావు పాల్గొన్నారు.



'సన్‌సిరి'తో నూతన వెంచర్లు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : సన్‌సిరి ప్రాజెక్టు ద్వారా ఆధునిక హంగులతో నూతన ప్రాజెక్టులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు సన్‌సిరి ప్రాజెక్టు మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం రాజేష్ తెలిపారు. నగరంలోని ఎ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోలో సన్ సిరి ప్రాజెక్టు వివరాలను తెలిపేందుకు ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆదివారం కూడా స్టాల్ ఉంటుందని నగర వాసులు సందర్శించి వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. అమరావతి సమీపంలోని గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పొన్నేకల్లు వద్ద 40 ఎకరాల విస్తీర్ణంలో ధి లోటస్ పేరుతో నూతన ప్రాజెక్టు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

గోద్రెజ్ ఆధ్వర్యంలో అవార్డు కార్యక్రమం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ (జిఐజి) యొక్క బ్రాండ్ అగ్నోస్టిక్ ఫుడ్ అండ్ లైఫ్‌స్టైల్ ప్లాట్ఫారమ్ అధ్వర్యంలో అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ప్రతినిధి రాజేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గోద్రెజ్ విఖోలి క్యూసినా, ఫుడ్ బ్లాగర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎఫ్ బి ఎఐ భాగస్వామ్యంతో జరిగిన కార్యక్రమంలో ప్రతిభావతులని అభినందించినట్లు తెలిపారు. ఇండియా ఫుడ్ అండ్ బెవరేజ్ అవార్డు 2024 ఐ ఎఫ్‌బిఎను సెవెన్ రివర్స్, తాజ్ హాలిడే విలేజ్, వద్ద నిర్వహించినట్లు తెలిపారు. ఈ వేడుకలో ఆహారం, పాకశాస్త్ర పరిశ్రమను పునర్నిర్వచించటం కోసం అసాధారణమైన కృషి చేసిన వ్యక్తులను సంస్థలను అభినందించినట్లు తెలిపారు.

ఇంటింటికి పింఛను ప్రచార ఆర్భాటమేనా ...!

ప్రజాశక్తి - జి.కొండూరు : ఇంటింటికి వెళ్లి తెల్లవారకముందే పెన్షన్ పంపిణీ చేయాలన్న ముఖ్యమంత్రి సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారు కొంతమంది ఉద్యోగస్తులు. వికలాంగులకు, వృద్ధులకు ఇంటికి వెళ్లి పెన్షన్ ఇవ్వాల్సింది పోయి వారిని వీధిలో ఒకచోటకు పిలిచి పెన్షన్ పంపిణీ చెస్తున్నారు. ఒకటో తేదీ ఆదివారం రావడంతో శనివారం ఉదయాన్నే మండలంలోని మునుగుపాడు గ్రామంలో సచివాలయ ఉద్యోగస్తులు పెన్షన్లు పంపిణీ చేశారు. ఎస్‌సి కాలనీలోని ఓ వికలాంగురాలికి వీధిలోనే పెన్షన్ పంపిణీ చేశారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులు మండలంలో అక్కడక్కడ ఇదే పరిస్థితి ఎదుర్కొన్నారు.

'హరివిల్లు'తో సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యున్నత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఐదు వసంతాలుగా 14 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసినట్లు హరివిల్లు మేనేజింగ్ డైరెక్టర్ వేములపల్లి లక్ష్మణ చౌదరి అన్నారు. నగరంలోని ఎ కన్వెన్షన్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోలో హరివిల్లు స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ చౌదరి మాట్లాడుతూ విజయవాడ రియల్ ఎస్టేట్‌లో అగ్రగామి సంస్థగా కొనసాగుతున్నారు. హరివిల్లు ఇప్పుడు 50 ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన మెగా గేటేడ్ కమ్యూనిటీ వెంచర్‌ను నేషనల్ హైవేను ఆనుకొని నిర్మించినట్లు తెలిపారు. ఉయ్యూరు మున్సిపాలిటీ పరిధిలో గండిగుంటలో గవర్నమెంట్ అప్రూవల్‌తో మెగా ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీగా 'ఫార్చ్యూన్ గ్రీన్ విస్తారా' అనే మెగా వెంచర్‌ను ప్రారంభించినట్లు లక్ష్మణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో హరివిల్లు సంస్థ సిఇఒ జాస్తి ప్రసన్న పాల్గొన్నారు. ఈ ప్రాపర్టీ షో డిసెంబర్ 1వ తేదీన కూడా ఉంటుందని అన్నారు. వివరాలకు స్టాల్‌లో సంప్రదించొచ్చని తెలిపారు.



మసకబారుతున్న కౌన్సిల్ సమావేశాలు

నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాలు రానురాను మసకబారుతున్నాయి. భారాలు మోపుతూ... విఎంసి ఖజానాను గుల్ల చేసే దిశగా సమావేశాలు జరుగుతున్నాయి. ఇటు కౌన్సిల్‌లో... అటురాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా... విధానాలు మాత్రం మారటం లేదు. దీంతో కౌన్సిల్ చర్చలు రసాభాసగా మారుతున్నాయి. కౌన్సిల్‌లోని అధికార వైసిపి, ప్రధాన ప్రతిపక్ష టిడిపి సభ్యుల మధ్య జరిగిన చర్చ... అధికారుల నుంచి వచ్చిన సమాధానాలు తీరును పరిశీలిస్తే... నగరాభివృద్ధి ప్రజల సంక్షేమం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి న్యాయబద్ధంగా నగరానికి రావాల్సిన నిధులను ఎలా తీసుకురావాలి, దానిపై ఎలా ప్లాన్ చేయాలనే దిశగా కౌన్సిల్‌లో చర్చ మచ్చుకైనా కనిపించ లేదు. కౌన్సిల్‌లోని అటు అధికార వైసిపి, ఇటు ప్రధాన ప్రతిపక్షం టిడిపి సభ్యుల మధ్య వ్యక్తిగత దూషణలు, ఒకరిపై మరొకరు లేనీపోనీ అరోపణలు, ప్రత్యారోపణలతో ఎంతో విలువైన సమయాన్ని వృధా చేయడమే పనిగా పెట్టుకున్నారనే విమర్శ లేకపోలేదు. మరొక వైపున కౌన్సిల్‌లో ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా అర్ధవంతమైన చర్చ జరిపి, ప్రభుత్వాల నుంచి రావాల్సిన వందల కోట్ల నిధులను రాబట్టడంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన నగరంలోని కూటమి ప్రభుత్వం ప్రజాప్రతినిధులు గడిచిన మూడు సమావేశాలకు దూరంగా ఉండటమే గాక సభ్యులుగా నమోదు చేయించుకోకపోవడం గమనార్హం. నగరాభివృద్ధి, ప్రజలసంక్షేమం, ప్రజా అవసరాలకు సంబంధించిన పలు అంశాలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చి సమగ్రంగా చర్చించాలనే సిపిఎం ఫ్లోర్‌లీడర్ ఆవేదన, ఆందోళన అరణ్యరోదనగానే మిగిలిపోతోంది. అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ సిపిఎం ఫ్లోర్‌లీడర్ గొంతునొక్కే ప్రయత్నంలో అత్యంత విలువైన అంశాలపై కూడా ఆయనను మాట్లాడనిచ్చే పరిస్థితి చేయడం లేదు. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి, నగరాభివృద్ధికి కావాల్సిన చర్యలు, ప్రణాళికలపై సుధీర్ఘమైన చర్చకు తావివ్వకుండా, కావాలనే వాద వివాదాలకే విఎంసిలోని ప్రధాన రెండు పార్టీలు

7 వీక్షణం

కౌన్సిల్ సమావేశాన్ని పరిమితం చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ రూపాల్లో రావాల్సిన నిధులు/గ్రాంట్లను రాబట్టే దిశగా చర్చను నడపకుండా కౌన్సిల్‌ను డైవర్ట్ చేసే ఏవేవో లేనీపోనీ అంశాలపై చర్చకు రెండు పార్టీలు పూనుకున్నాయి. గత సెప్టెంబర్ మాసంలో నగరాన్ని ముంచెత్తిన బుడమేరు/కృష్ణానది వరదలకు సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని, ఇప్పటికయినా నిధులను రాబట్టి వరద బాధితులను పూర్తి స్థాయిలో ఆదుకోవాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ పెట్టిన ప్రతిపాదనకు మంగళం పాడారు. సిపిఎస్ రూపంలో ఉద్యోగ, కార్మికులకు వాటా డబ్బుల కింద చెల్లించాల్సిన రూ.15 కోట్లు ఏళ్ల తరబడి విఎంసి చెల్లించనందున, వారు అనేక రూపాల్లో నష్టపోయారని సిపిఎం ఫ్లోర్‌లీడర్ వేసిన ప్రశ్నకు విఎంసి అధికారులు సరైన సమాధానం ఇవ్వకపోగా, నిధులు లేవని దాటవేస్తూ విద్యుత్ బిల్లులు, కార్మికుల వేతనాలు, ఆఫీసు నిర్వహణకు నెల తిరిగి వచ్చేసరికి డబ్బులు కోసం ఎదురు చూడాల్సి వస్తోందని అకౌంట్స్ ఆఫీసర్ ఇచ్చిన సమాధానంపై అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ ఆయనపై తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

విద్యుత్ ట్రూ అప్ చార్జీల రూపంలో ఆదివారం నుంచి నగర ప్రజలపై బాదుడు, ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్ల రద్దు, శానిటేషన్‌తో పాటు వివిధ సెక్షన్లకు కావాల్సిన కార్మికుల భర్తీ, విఎంసి పరిధిలోని రహదారులను స్మార్ట్ రహదారుల పేరుతో ప్రయివేటు వారికి అప్పగించాలనే ప్రభుత్వ విధానం, శానిటేషన్, కుక్కలు/ఆవులు, పందులు, కోతుల బెడద, చలికాలంలో కూడా మంచినీటి ఎద్దడి తీరు తదితర అంశాలపై చర్చ మమ అనేలా కౌన్సిల్ చర్చ నడిచింది. నగరపాలక సంస్థ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ అస్తవ్యస్తంగా, లోప భూయిష్టంగా తయారయినా సభ్యులకు పట్టడం లేదు. ప్రతి పైసా విఎంసికి జమ అయ్యేది ఎలా అనేది పోయి...ప్రతిపైసా ఎలా ఖర్చు చేయాలి... సొమ్ము ఎలా చేసుకోవాలనే ఆలోచనతో అటు వైసిపి, ఇటు టిడిపి సభ్యులు పోటీ పడుతున్నారు. విఎంసి ఖజానాపై అకౌంట్‌బులిటీ, జవాబు దారీతనం క్రమంగా గాడి తప్పుతున్నప్పటికీ దానిని చక్కదిద్దడానికి కౌన్సిల్ సమావేశం ఎంత వరకు ఉపయోగపడ్డాయనేది ప్రశ్నార్థకంగా మారింది.

- విహెచ్‌ఆర్

జిల్లా వ్యాప్తంగా పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : సెలవు దినం కారణంగా 1వ తేదీన ఇవ్వాల్సిన పింఛనును ముందురోజే 30వ తేదీన (శనివారం) అందించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం జూపూడి గ్రామంలో వేకువజామునే వృద్ధాప్య పెన్షన్ దారుడు దొప్పలపూడి సాంబశివరావు, వికలాంగ పెన్షన్‌దారులు గౌరినేని శ్రీలేఖ, మొక్కపాటి సత్యశ్రీ ఇంటి తలుపు తట్టి పెన్షన్ సొమ్మును అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ భద్రత పెన్షన్ల కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామన్నారు. వేకువజామునే లబ్ధిదారుని ఇంటికి వెళ్లి పింఛన్లను నగదు రూపంలో వారికి అందజేస్తున్నప్పుడు లబ్ధిదారుని కళ్ళలో చూసిన ఆనందక్షణాలను ఎప్పటికీ మరువలేనన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు తమకు మ్యాప్ చేసిన లబ్ధిదారుల ఇళ్లవద్దకే వెళ్లి పెన్షన్ మొత్తం అందించినట్లు తెలిపారు. పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగిన వారికి పెన్షన్లు మంజూరుచేస్తామని అదే విధంగా గతంలో వివిధ కారణాల వల్ల పెన్షన్లు నిలిచిపోయిన వారి జాబితాను పున్నపరిశీలించి అర్హత కలిగిన ప్రతిఒక్కరికి పెన్షన్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట డిఆర్‌డిఎ పీడీ కె.శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ కాకి దేవమాత, ఎంపీడీఓ సునీతశర్మ, తహశీల్దార్ వై.వెంకటేశ్వరావు, మండల విస్తరణ అధికారి వి.మనోజ్, పంచాయితీ కార్యదర్శి వైఎస్ భాగ్యలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలన

శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, జూపూడి గ్రామపంచాయతీ పరిధిలో చెత్త నుంచి సందపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. వ్యర్థాల సమగ్ర నిర్వహణ ఆదాయ వనరులకు మార్గమవుతున్న తీరును పరిశీలించారు. **విజయవాడ :** విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య విజయవాడ ఉత్తర మండలం పరిధిలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలో పాల్గొన్నారు. కొత్తగా అర్హులు ఎవరైనా ఉంటే వారిని కూడా గుర్తించి పెన్షన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

విజయవాడ అర్బన్ : ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలు వైద్య చికిత్సల కోసం అత్యవసర పరిస్థితిలో ఖర్చు చేసిన వ్యయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేసి, వారికి అన్ని రకాలుగా భరోసా కల్పిస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం నియోజకవర్గంలో పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయం ఆవరణలో 14వ డివిజన్‌కు చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.2,34,920 విలువైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామమోహన్ మాట్లాడుతూ పేదలు వైద్య చికిత్సల కోసం అత్యవసర పరిస్థితిలో ఖర్చు చేసిన వ్యయంలో అత్యధిక భాగాన్ని సీఎంఆర్ఎఫ్ ద్వారా వారికి తమ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు సిఎంఆర్ఎఫ్ గురించి ప్రచారం చేసి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్ పాల్గొన్నారు.

నందిగామ : కూటమి ప్రభుత్వం లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడంలో ముందడుగు వేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛను అందిస్తారు. అయితే డిసెంబరు ఒకటో తేదీ ఆదివారం కావడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదని ఈ నెల 30న పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని స్పష్టం చేశారు. ఈ మేరకు నందిగామ మున్సిపాలిటీలో తంగిరాల సౌమ్య ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్వయంగా పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. జిల్లాలో 2,31,127 పెన్షన్లకు రూ. 97.93 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల రెండు నెలల పాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఆ మొత్తాన్ని ఒకేసారి చెల్లించేందుకు అవకాశం కల్పించిందన్నారు. కమిషనర్ ఇవి రమణ బాబు, టిడిపి పట్టణ అధ్యక్షుడు ఏచూరి రాము, కౌన్సిలర్ శాఖ మూరి స్వర్ణలత, కాసర్ల లక్ష్మీ నారాయణ, కరీముల్లా, మారం అమరయ్య, మనబోతుల శ్రీరామ తదితరులు పాల్గొన్నారు. **వన్‌టౌన్ :** అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు తెలిపారు. శనివారం డివిజన్లో పెన్షన్‌దారులకు పెన్షన్లను కార్పొరేటర్ బోయి సత్యబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల పెన్షన్లు రద్దు చేసిందని, కాంట్రాక్ట్ కార్మికుల పెన్షన్లు రద్దు చేసిందని పేర్లు ప్రకటించి నిధులు మంజూరు చేయకుండా పెన్షన్ దారులని మోసగించిందని తెలిపారు. ఆ పేర్లు ఉన్న వారందరికీ, అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు ప్రభుత్వం త్వరగా మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ ఉపేంద్ర, సెంటర్ సెక్రెటరీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** సామాజిక పెన్షన్ల పంపిణీలో దేశంలోనే కూటమి ప్రభుత్వం ఆదర్శమని మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు. కంచికచర్లలో శనివారం సామాజిక పెన్షన్లను ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఒక రోజు ముందుగానే మండలంలోని అన్ని గ్రామాల్లో సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేమా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. **గంపలగూడెం :** గంపలగూడెం ఎంపిడిఒ ఎం.చెన్నయ్య పింఛన్లు పంపిణీ చేశారు. శనివారం ఆయన సుడిగాలి పర్యటన చేసి పలు గ్రామాలు సందర్శించి, పెన్షన్ పంపిణీని పరిశీలించారు. గాదివారి గూడెం ఊటుకూరు, పెనుగలను, గంపలగూడెం, మేడూరు, చెన్నవరం, గ్రామాలు పర్యటించి, పరిశీలించారు.



ఇబ్రహీంపట్నంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ లక్ష్మీశ



విజయవాడలో పింఛను పంపిణీ చేస్తున్న కమిషనర్



వృద్ధుడికి పింఛను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బోయి సత్యబాబు